## తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గిరిధర్ రెడ్డి



ప్రజాపక్షం/నూతనకల్: తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్నలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 25 నవంబరు, 2024 | పేజీలు : 3


# నా రూటే... సప‘రేటు’!

పోలీస్ శాఖలో ఓ అధికారి నా రూటే సపరేటు... ఎవ్వరి మాట వినడు ఈ సీతయ్య అనేలా వ్యవహరిస్తున్నారు. తాను చెప్పిందే వేదం... చట్టం.. అంటూ భారీ డైలాగులు కొడుతున్నాడు. అతని వింత పోకడలు ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. ఇదేమని ప్రశ్నిస్తే ‘హరే రామ.. హరే కృష్ణా’ అంటూ గీతోపదేశం చేస్తున్నాడు.

### హరే రామ... హరే కృష్ణ
### దాడిలో గాయపడ్డవారిపైనే కేసులు నమోదా...?
### కోదాడ నియోజకవర్గ పోలీసుల వింత పోకడ



ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: కోదాడ నియోజకవర్గం లోని నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో మొక్క చలమంద కుటుంబ సభ్యులు, పాలివారైన మొక్క మధార్, గురువయ్య, రాముతో పాటు మరి కొందరి మధ్య గత కొంత కాలంగా వివాదాలు జరుగుతున్నాయి. గతంలో అనేకమార్లు పరస్పరం ఘర్షణ పడ్డారు. ఆగస్టు 19న పొలం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మాటువేసి దాడి చేశారు. ఈదాడిలో కత్తులు, గొడ్డళ్లు, కర్రలు ఉపయోగించి ఆటవికంగా చలమందతో పాటు అతని కుమారుడు గురువయ్య తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతని భార్య విజయలక్ష్మికి స్వల్ప కాగా అది చూసిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 108 వాహనంలో నడిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో సూర్యాపేటలోని జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. వీరు కొలుకోవడానికి దాదాపు నెలకు పైగా సమయం పట్టింది. దాడి చేసిన వారిని గుర్తించి అదే రోజు రాత్రి 12 మందిపై నడిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో మొదట నలుగురిని రిమాండ్ చేశారు. అనంతరం మిగతావారిని కూడా కోర్టుకు తరలించారు. ఇదిలా ఉండగా దాడిలో గాయపడ్డ వారిలో ముగ్గురితోపాటు గోడవలో సంబంధం లేని మరో ఏడుగురిపై కేసు నమోదు చేయడం గమనార్హం. వారి చేతుల్లో కత్తులు, గొడ్డళ్లు పెట్టి పోటోలు తీసినట్లు కేసుల్లో ఇరికించినట్లు బాధితులు వాపోతున్నారు. దాడిలో గాయపడిన వర్గం కుటుంబ సభ్యులను నలుగురిని మొదట రిమాండ్ చేసిన పోలీసులు దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న వారిలో మరో ఐదుగురిని కౌన్సిలింగ్ పేరుతో స్టేషన్‌కు పిలిపించి గత రెండు రోజుల క్రితం అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.

ఈ కేసులో స్థానిక మండల పోలీసులను పక్కకు పెట్టి పై అధికారి అత్యుత్సాహం చూపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాడికి పాల్పడిన వారి నుండి పెద్ద మొత్తంలో అమ్యామ్యాలు ముట్టడంతోనే దాడిలో గాయపడ్డ బాధితులపై కేసు నమోదు చేసినట్లు బాధితులు మీడియా ముందు బహిరంగంగా వాపోతున్నారు. ఇదేక్కడి పాపం సారు.. అని అంటే చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ఏం లాభం, ఈ సోయి మీకు ముందే ఉండాలిగా..., ఏమన్న ఉంటే మీకు బెయిల్ రావడంలో సహాయం చేస్తామంటూ చెబుతున్నాడని బాధితులు కన్నీంటి పర్యంతమవుతున్నారు. ఆ అధికారిని గట్టిగా ఇదేమని ప్రశ్నిస్తే తన రూటే సపరేటు అని... తాను ఎవ్వరి మాట వినను అని సీతయ్య సినిమాలోని డైలాగులు కొడుతున్నాడు. ఇదే విషయమై మీడియా వివరణ కోరితే హరే రామా.. హరే కృష్ణ.. అంటూ గీతోపదేశం చేస్తున్నాడు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ ప్రజాప్రతినిధులకు వంతపాడుతూ తనకు నచ్చిన ప్రాంతానికి పోస్టింగ్ వేయించుకుంటూ పబ్బం గడుపుతున్న పరిస్థితి.

**ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేస్తే వెలుగులోకి వాస్తవాలు...?**

సిరిపురం గ్రామంలో జరిగిన దాడి ఘటనలో పోలీస్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని లోతుగా విచారణ చేస్తే వాస్తవాలు బయటపడుతాయని బాధితులు వాపోతున్నారు. నియోజకవర్గంలోని పోలీసు ఉన్నతాధికారులు ఏకపక్షంగా తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారని వాపోతున్నారు. తమపై దాడి చేసిన వారి నుండి అమ్యామ్యాలు అందుకొని తమపై కూడా కేసులు బనాయించడం జరిగిందని చెబుతున్నారు. జిల్లా ఎస్‌పి జోక్యం చేసుకోని సమగ్ర విచారణ జరపాలని బాధితులు వేడుకుంటున్నారు.

## నేడు ఎంఎల్‌ఎ బాలునాయక్ పర్యటన

ప్రజాపక్షం/డిండి: పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం నేడు మండలంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పర్యటించనున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డిలు తెలిపారు. డిండి పట్టణంలో ఉదయం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించి, అనంతరం మండల పరిధిలోని ఏనెకుంట నుండి గౌనబోయినపల్లి పిడబ్ల్యూడి రోడ్డు వరకు నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను పరిశీలించనున్నారు. అనంతరం చెరుకుపల్లి శ్రీ సాయిలక్ష్మీ పార్ బాయిలర్ మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, మధ్యాహ్నం డిండి పిడబ్ల్యూడి రోడ్డు నుండి దాక్యతండా వరకు నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఎంఎల్‌ఏ పర్యటన విజయవంతానికి మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనాలని తెలిపారు.

## 29న దీక్ష దివస్‌ను విజయవంతం చేయండి

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: ఈనెల 29వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరిలోని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 సంవత్సరంలో నవంబర్ 29న కరీంనగర్ నుంచి బయలుదేరి దీక్ష దివాస్‌లో పాల్గొన్నారన్నారు. ఆయనను అరెస్ట్ చేసి ఖమ్మం జైల్లో పెట్టడం వలన ఆయన ఆరోగ్యం క్షిమించిందని, నిమ్స్ హాస్పటల్లో చేర్పించి దీక్షను కొనసాగించగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యకర్తల ఉద్యమం కొనసాగించగా డిసెంబర్ 9న కేంద్ర హోం శాఖ మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడంతో దీక్షను విరమించారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈనెల 29న దీక్ష దివసుల నిర్వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారని తెలిపారు. ఈనెల 26వ తేదీన బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అందరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, కృష్ణ, సుభాష్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే అభివృద్ధి

ప్రజాపక్షం/మర్రిగూడ: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ వెంకటం పేట బాలయ్య అన్నారు. ఆదివారం కేంద్రంలో విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము లో మునుగోడు నియోజకవర్గం వివక్షతతో గోడుకు గురైందని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాడని నమ్మకంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిని కేటాయిస్తే మునుగోడు నియోజకవర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో శివన్నగూడ, లక్ష్మణాపురం, సాగునీటి ప్రాజెక్టులతో పాటు రీజనల్ రింగ్ రోడ్డు కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ నేపథ్యంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే పనులు ముమ్మరంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, కో దాల అల్వాల్ రెడ్డి, పానుగోటి శేఖర్, మారగాని మల్లేష్, కాసా దేవేందర్, మహమ్మద్ యూసుఫ్, తిరుమణి అంజమ్మ పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఆలేరు అపర భగీరథుడు, జల యజ్ఞ సుజలధాత, బడుగు బలహీనవర్గాలకు అండగా శ్రమించే మా ప్రియతమ నాయకుడు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పద విని ఇవ్వాలని ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరు పుల ఐలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా, బీసీ బిడ్డ, యువతరం నాయకునిగా ప్రజా పాలన కొనసాగిస్తున్న ప్రజల మనిషి ఐలన్నకు మంత్రిగా అవకాశం దక్కాలని, ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పిం చాలని కోరారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఈనెల 29,30, డిసెంబర్ 1న జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా 3వ మహ సభకు ప్రజలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో జరిగిన ఆహ్వాన సంఘం సమావే శంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పోరా టాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన కొనసాగి స్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిల బడి పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలి శెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, నరసింహా రావు, రవి, ఎం శేఖర్, జ్యోతి, సైదమ్మ, నరసయ్య, రాంబాబు, సాయికుమార్ పాల్గొన్నారు.

## కెసిఆర్ కలిసిన మాజీ ఎంఎల్ఎ రవీంద్రకుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమా వత్ రవీంద్రకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసు కున్నారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రెల మృతి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండ ల కేంద్రంలోని స్మశాన వాటిక ప్రాంతంలో కొల్లూరి కృష్ణ య్యకు సంబంధించిన ఒక గొర్రెపోతు రెండు గొర్రెలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. సుమారు 75 వెల విలువ ఉంటుందని, విద్యుత్, వెటర్నరీ అధికారులు పరిశీలిం చినట్లు, ప్రభుత్వం పెద రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కృష్ణయ్య కోరారు.

## మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక లాల్ బంగ్లాలో ఏర్పాటు చేసిన వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో డిల్లీలో ఏడాదికి పైగా రైతాంగం చేసిన పోరాటంతో తలొగ్గి ఇచ్చిన హామీలను నేటి వరకు అమలు చేయలేదని వాటిని వెంటనే అమలు చేయా లన్నారు. రైతాంగానికి మద్దతు ధర చట్టబద్ధత చేయా లని, స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేసి విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వర్ రావు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, నాయకులు బొల్లు ప్రసాద్, దేవరం వెంకట్ రెడ్డి, వీరాంజనేయులు, ముత్యాలు, ముత్యాలు, ఉదయగిరి పాల్గొన్నారు.

## 20వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో డిండి విద్యార్థులు



**ప్రజాపక్షం/డిండి;** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన 20వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నల్గొండ జిల్లా డిండి మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు సుమారు 20 మంది పాల్గొన్నారు. కథాస్ విభాగంలో మొదటి బహుమతి అందుకున్న వారిలో అభినయ్, ఇందు, వైశాలి, మధు, విశాల్, చరణ్‌లను జీకే మాస్టర్ చోటు ఖాన్, సినియర్ ఎగ్జామినర్ రవికుమార్, సినియర్ మాస్టర్ శివకుమార్, గోపి, లక్పతిలు విద్యార్థులను అభినందించారు.

## దేవాలయ శాఖ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఆదివారం దేవాలయ శాఖ నూతన కమిటీని మాజి సర్పంచుల అధ్యక్షతన ఎన్ను కున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాజీ సర్పం చులు ఒరుగంటి నాగయ్య గౌడ్, బొమ్మరపు సురేష్, అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వరు గంటి వేణు, పండుగ కిరణ్, బొమ్మారపు బాలరాజ్, ఒరుగంటి అఖిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వరుగంటి రమేష్ గౌడ్, కోశాధికారి రాంపలి అరుణ్, గంజి సందీప్, సహాయ కార్యదర్శి వరుగంటి సుధీర్ గౌడ్, రాంపల్లి అనిల్, సలహాదారులు వరుగంటి కృష్ణ, రాంపల్లి అజయ్, బింగి పాండు, రాంపల్లి నాగరాజు, గుండ్లపల్లి భరత్, ఒరుగంటి సాయి కొంపల్లి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పెద్దలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలోని హర హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాలానికి (41 రోజులకు) హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుండి శ్రీశైలం వెళ్లే అయ్యప్ప భక్తు లకు అన్నప్రసాదం వితరణ కార్యక్రమాన్ని గత పది రోజులుగా నిర్వహిస్తున్నారు. సుమారు 40 రోజు లుగా నిత్య అన్నప్రసాద పంపిణి కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు ఆదివారం తెలి పారు.రోజుకు సుమారు 150 మంది భక్తులకు అన్న ప్రసాద పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. దాతలు సహృదయంతో విరా ళాలు ఇచ్చి సహకరించాలని గురుస్వాములు పులి గిల్ల శ్రీపతిరావు, ఎలకుర్తి మల్లేషులు అన్నారు. ఈకా ర్యక్రమంలో ఏటి కృష్ణ, శ్రీనివాస్‌చారి, రమేష్, రాంబాబు, సురేష్‌రెడ్డి, రామకృష్ణ, సాయి, అజయ్, రజినికాంత్, రాఘవ, అప్పా, బన్నీ, వికాస్ తదిత రులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు ఆదివారం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పాండరి, సింగిల్ విండో చైర్మన్ బిక్షంలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం మండల వాసుల ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటి చైర్మన్ నల్ల సోమయ్య, షర్పుద్దిన్, ప్రకాష్, రామచంద్రయ్య, మల్లేష్, లింగయ్య, ఐలయ్య, మల్లయ్య, బిసి సంఘం నాయకులు రమేష్, ప్రభాకర్, కొండల్‌రావు, వెంకన్న, రాజమల్లు, యాదగిరి, సురేం దర్, చంద్రయ్య, దశరథ పాల్గొన్నారు.

## ఎన్‌సిసితో పాటు అన్ని రంగాల్లో విజయం సాధించాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక మహిళా శిక్షణ డిగ్రీ కళా శాలలో చదివే ప్రతి విద్యార్థిని నేషనల్ క్యాండిడేట్ కార్ప్స్‌తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజయం సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.నిరుపమ తెలిపారు. ఆదివారం నేషనల్ క్యాండిడేట్ కార్ప్ దే దినోత్సవ సందర్భంగా కళాశాల ఆవరణలో జెండా ఎగురవేసి ఎన్‌సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థిని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని అంతేకాకుండా క్రమశిక్షణతో చదివి శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుండాలన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులకు వాలీ బాల్ హ్యాండ్ బాల్ థగ్ ఆఫ్ వార్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.శ్రీలత, ఏ.ప్రతిభ, డాక్టర్ పి.రజిత తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు.. డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం/శాలిగౌరారం:** మండల పరిధి లోని మనిమద్దె గ్రామానికి చెందిన శివరాత్రి చంద్రమ్మ , మాదు నరసింహ ఇటీవల మరణించారు.ఆ విషయం తెలుసుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆది వారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళుల ర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో శ్రీనివాస్ గౌడ్ వెంట బాకీ వెంకన్న, లింగాల శ్రీను, శివరాత్రి దేశి, భూపతి శ్రీను, కత్తుల సాయి, శివరాత్రి శ్రీను, వరికుప్పల శ్రీను తదితరులు ఉన్నారు.

## బస్తీ దవాఖానాల్లో మందులు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బస్తీ దవా ఖానాల్లో అందరికి అందుబాటులో మందులు ఉంచా లని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు కోరారు. సరైన మందులు లేక సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చుట్టు తిరుగుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చూడాలని కోరారు.

## సూచిక బోర్డులు లేక ప్రమాదాలు

**ప్రజాపక్షం /మునుగోడు:** మండల కేంద్రంలో చిట్యాల నార్క ట్‌పల్లి రూట్లలో వెళ్లే వాహనదారులకు నిత్యం బ్రిడ్జి దగ్గర ప్రమా దాలు సంభవిస్తున్నాయి దీనికి కారణం ఆర్‌ఎంబి అధికారుల నిర్లక్ష్యం కారణమని తెలుస్తుంది గతంలో బ్రిడ్జి నిర్మించి చిట్యాల నార్కట్పల్లి డబల్ రోడ్లను నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఏ రోడ్డు ఎటువైపు వెలతుందో తెల్వక బ్రిడ్జి ఎదురుగా నిర్మించిన డివైడర్ కు ఢీకొని నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి ఆది వారం మర్రిగూడ మండలంలోని తంబడి పల్లి గ్రామానికి చెందిన గండికోట వెంకన్న తమ బంధువులైన మండలంలోని రావి గూడెం గ్రామంలో జరిగే దశదినకర్మకు వస్తుండగా రోడ్డు ఎదు రుగా ఉన్న డివైడర్ కి ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో అతనికి కాలు విరిగి తలకు తీవ్రంగా గాయమవ డంతో 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు ఇప్పటికైనా మునుముందు ఇలాంటి ప్రమాదాలు సంభవిం చకుండా ఆర్‌ఎంబి అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## ఘనంగా యుగేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో ఆదివారం మాజీ జెడ్పిటిసి సలహాదారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసునూరి యుగేందర్‌రెడ్డిస్వామి పుట్టిన రోజు వేడుకలను మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనతో కేక్ కట్ చేయించారు. పలువురు కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు ఆయనకు బోకేలు, చిత్రపటాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లాలునాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్యానాయక్, సురేష్, మార్కెట్ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, బచ్చనబోయిన అనిల్, వరికుప్పల శ్రీను, జాగటి భాస్కర్, బక్కులయ్య, సురేష్, నాగేంద్ర, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ కింగ్స్ దాబా ప్రారంభం



**ప్రజాపక్షం/మోటకొండూర్:** యువకులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సరియైన రీతిలో వ్యాపార రంగాలను ఎంచుకోని ఆర్థికంగా బలపడాలని ఆలేరు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెంలో నాంచారిపేటకు చెందిన గందమల్ల గణేష్ ఏర్పాటుచేసిన నూతన ఇండియన్ కింగ్స్ దాబా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, యువకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం లోని హనుమపురం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కుందార కృష్ణాచారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై, ప్రారంభించి మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరు నవీన్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహాలు పాల్గొన్నారు.



## శాఖాహారమే ఆరోగ్యకర ఆహారం




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** నిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, బుద్ధి సూక్ష్మ త, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సంస్థాన్ నారాయణపురంలోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ధ్యానులు శాఖాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడీ నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జునసాగర్ లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్ రెడ్డి, పున్న పాండు, కూకట్ పల్లి ధ్యానీ లక్ష్మి , పద్మాచారి బాలరాజు, గోపాల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. రజకులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. కులవృత్తి అంతరించిపోతుండడంతో బతికే భారంగా మారుతున్న రజకులకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. ఈనెల 26న భువనగిరి పట్టణ కేంద్రంలో పెన్షనర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల్ల ఆశయ హాజరవుతారన్నారు. రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తారన్నారు. రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తారన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రజకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామచంద్రం శ్రీను, యాదయ్య, నర్సింహా, జంగయ్య, పరమేష్, చిన్న నర్సింహా, వట్టిపల్లి బుచ్చయ్య, జనగాం అయిత రాజు నర్సింహా, వావిల్లపల్లి అయితరాజు, చంద్రయ్య పాల్గొన్నారు.



## కార్తీక మాస వనభోజన మహోత్సవం



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు చెందిన ఆర్యవైశ్యులు ఆదివారం కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమం చేశారు. నార్కట్‌పల్లి మండలం అక్కనేపల్లి సాల గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు చండూరు మున్సిపల్ పట్టణం మండలానికి చెందిన ఆర్యవైశ్య కుటంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్తీక మాస వనభోజనంకు కావలసిన భోజన ఖర్చులను నెర్మట గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజు అన్ని వసతులను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ , ఆర్యవైశ్య చండూరు మున్సిపల్ పట్టణ, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు తడకమళ్ల శ్రీధర్ , తాడిశెట్టి వెంకన్న , తాడిశెట్టి సంతోష్, వాస రాంబాబు , కోశాధికారి దాచెపల్లి సంపత్, సోమవరపు చంద్రుడు ,వాసవిమాత గుడి అధ్యక్షులు తేలుకుంట్ల జానయ్య, కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, బిక్కుమండ్ల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విమలా వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మండల పరిధిలోని నూనెగూడెం గ్రామానికి చెందిన నూనెముంతల విమలా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ విమలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే విదేయంగా ఉంటూ పార్టీలో సముచిత స్థానం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రైతులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె అన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరి పడిగ గ్రామానికి చెందిన గూడెపు కుమార్‌ను మార్కెట్ డైరెక్టర్‌గా నియమించడం జరిగింది.





## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన తోటకూర అంజయ్యకు మంజూరైన 35వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం చండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎండి సుజాఉద్దీన్ లబ్ధిదారుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటకూర వెంకన్న , చెనగాని నందు, సరికొండ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో మిగిలిన వాళ్ళ వివరాలు నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా పురపాలక సంఘ పరిధిలోని 13 వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుంది. పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో గల పట్టణ ప్రజలు ఇట్టి సర్వేలో ఎవరైనా అందుబాటులో లేకుండా సర్వే యందు వివరములు నమోదు చేసుకోనట్లయితే 9553558989, 8143322 152 నెంబర్లను సంప్రదించినట్లయితే తమ ఇంటికి సంబధిత ఏరియా ఎన్యుమరెటర్‌ని పంపించి నమోదు సర్వే వివరాలు తీసుకొనబడునని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీ అసిస్టెంట్ ఆదిత్య కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవిలను సంప్రదించి మంగళవారం సాయంత్రం గం.4.00ల వరకు నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు.

## రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/మోతె:** కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రాయిపాడు గ్రామంలో ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200రోజులుగా అమలు చేసి రూ.400లు చెల్లించాలన్నారు. ఈ ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు కోట మధుసూదన్ రెడ్డి, సైదులు, పొడపంగి ముత్తయ్య, మల్లయ్య, నాగరాజు, రాంరెడ్డి, జాన్ పాషా, భవాని పాల్గొన్నారు.




## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా ఎన్నికైన ఎండీ అవేజ్ రహెమాన్ చిస్తీకి యాదాద్రి జిల్లా ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గజమాలతో, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. బట్టు రామచంద్రయ్య, ఎండి.షరీఫ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి నియోజకవర్గం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ముస్లిం మైనారిటీ అభ్యర్థికి ఇంత పెద్ద పదవి రావడం నిజంగా సంతోషించదగ్గ విషయమన్నారు. దళిత మైనారిటీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బట్టు రామ చంద్రయ్య, సీనియర్ నాయకులు షరీఫ్, మజహర్ సలీం ముల్తాని, రాషెద్, సలావొద్దీన్ అతహర్, ల యీాక్ అహ్మద్, ఇంతియాజ్ యూనుస్, హనీఫ్ పప్పు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో భోజనాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని అవంతీపురం గ్రామంలోగల వృద్ధాశ్రమంలోని 60 మంది వృద్ధులకు కామిశెట్టి సత్యనారాయణ దంపతులు భోజనాలను ఆదివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష్మ ణ్, నాయకులు సతీష్‌రెడ్డి, వడ్డె రాజు, వెంకటప్పయ్య, తిప్పన మట్టారెడ్డి, నరేందర్, పరంగి సైదులు, రవికుమార్, కోడిరెక్క మల్లయ్య, జంజిరాల ఇద్దయ్య, పుట్ట పిచ్చిరెడ్డి, ఆశ్రమ నిర్వాహఖులు మోహన్‌రెడ్డి, అనంతరెడ్డి, వేముల రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

